824) దేసాళం / రేవతి

ప॥ పూజలందరు జేసేదే పుష్పయాగము । ఆజి నర్జునుడు చేసినది పుష్పయాగము ॥

చ॥ మొదల శ్రీసతి చేతి మోహాన కమలమే । పొదల నీకెపుడును పుష్పయాగము ।
గుదిగొన మిమ్మిద్దరి గూడిమ్మే మరువిరులు । పొదిగి పూజించిన పుష్పయాగము ॥

చ॥ మాలాకారుడిచ్చిన మధురలో పూదండా । పోలింప నీకు నదె పుష్పయాగము ।
కేలితో నారదుడొసగిన పారిజాతము । భూలోకమున నీకు పుష్పయాగము ॥

చ॥ తొరలి అలమేల్మంగ తురుమున విరులే నీకు । పొరసి నీవురముపై పుష్పయాగము ।
సిరులతో మునులెల్ల శ్రీవేంకటాద్రీశ నీకు । పొరిపొరి జేసేరు పుష్పయాగము ॥